## కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రశాంత్ రెడ్డి



భీమ్ గల్, బతుకమ్మ :తెలంగాణ రాష్ట్ర సాధకులు, అభివృద్ధి ప్రధాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో కలిసి ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మార్చి 16 నుంచి ఒంటి పూట బడులు ప్రారంభం

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :ఒంటి పూట బడులు ప్రారంభించనున్నట్టు విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వేసవి కాలం నేపథ్యంలో మార్చి 16 నుంచి ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకే బడులు నడపాలని ఆదేశించింది. పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్న స్కూళ్లలో మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 వరకు తరగతులు నిర్వహించాలని పేర్కొంది. ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు ప్రారంభం అవుతాయని, జూన్ 12 న పున : ప్రారంభం అవుతాయని విద్యాశాఖ తెలిపింది.

## ఇందల్వాయిలో దొంగల బీభత్సం



ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు తాళం వేసిన ఇంటిలో తాళం పగలగొట్టి చోరీ చేశారు. బాధితురాలు కమ్మరి సత్తవ్వ ఇంటిలో లేని సమయంలో ఇంట్లో ఉన్న బీరువాను పగుల కొట్టి అందులో ఉన్న 30 వేల రూపాయ లతో పాటు చదువుకున్న స్టడీ సర్టిఫికెట్లను సైతం దొంగిలించి కాల్చివేశారు.దీంతో విషయం తెలుసు కున్న బాధితురాలు ఆందోళనకు గురయ్యారు.తెల్లారి ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళం పగలగొట్టి అందులో ఉన్న 30,000 రూపాయలు దొంగిలించి అలాగే తన కొడుకు చదువుకున్న సర్టిఫికెట్లను తీసుకెళ్లి ఫైల్‌తో సహా స్టడీ సర్టిఫికెట్లు కాల్చి బూడిది చేశారని ఆమె కన్నీరు చెందారు. దీంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.తన కొడుకు గల్ఫ్ దేశంలో ఉండి అంతో ఇంతో తనకు ఆసరాగా ఖర్చుల నిమిత్తం డబ్బులు పంపుతుండేవాడని ఆ డబ్బులే బీరువాలో దాచుకున్నానని తెలిపారు.దుండగులు ఎవరైనా పట్టుకొని తమ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని పోలీసులను వేడుకున్నారు.తన కొడుకు చదువుకున్న సర్టిఫికెట్లు ధ్వంసం చేసి ,కాల్చివేసిన దగ్గర దుండగులు తాగిన చీప్ లిక్కర్ బాటిళ్లు వివిధ సామాగ్రి అక్కడే ఉండడం విశేషం

### కారు అద్దాలను ధ్వంసం చేసి

## రూ. 8 లక్షలను ఎత్తుకెళ్లిన దుండగులు

డబ్బులు అవసరమయ్యాయి. ఈ క్రమంలో మాధవరావు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బాన్సువాడ శాఖలో తన ఖాతా నుంచి మంగళవారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో రూ.8 లక్షలు డ్రా చేశారు. అనంతరం పట్టణంలోని తాడ్కోల్ రోడ్డులో ఉన్న రిలయన్స్ స్మార్ట్ వద్ద కారును పార్క్ చేసి సరుకులు కొనడానికి వెళ్లారు. ఈ సమయంలో గుర్తుతెలియని దుండగులు కారు అద్దాలు పగలగొట్టి నగదును ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి వెంటనే స్పందించి పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించారు. రద్దీగా ఉండే తాడ్కోల్ ప్రధాన రోడ్డుపై పట్టపగలు రూ.లక్షల్లో చోరీ జరగడంతో పోలీసులు కేసును సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.


## పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

( గతంలో 144 సెక్షన్ (క్రింద) అమలు లో ఉంటుందని వెల్లడించారు. జిల్లా లోని పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు (58) సెంటర్లలో ఎగ్జామినేషన్ ఉంటుందని ఆయనన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదని, నిషేధిత వస్తువులతో పరీక్ష కేంద్రాల వద్ద తిరుగవద్దని, పరీక్షా కేంద్రాశీ నుండి 200 మీటర్ల వరకు పరిసర ప్రాంతాలలోనీ అన్ని జిరాక్స్ సెంటర్‌లను ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు మూసివేయాలని హెచ్చరించారు

# మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్బంగా ప్రత్యేక పూజలు

నందిపేట్ ఫిబ్రవరి 17(బతుకమ్మ) భారత రాష్ట్ర సమితి పార్టీ నందిపేట్ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నిర్మాత తెలంగాణ జాతిపిత భారత రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ జన్మదిన సందర్భంగా నందిపేట్ మండలంలోని నందికేశ్వరాల యంలో ప్రత్యేక అభిషేక అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన నిండు నూరేళ్లు ఆరో గ్యంగా ఉండాలని మరొకసారి తెలంగాణ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టాలని భగవంతున్ని ప్రార్థించారు. అనంతరం వివిధ విద్యాసంస్థలలో కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఉపన్యాస వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఆస్పత్రులలో రోగులకు పళ్ళ పంపిణీ చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల సాగర్ మాట్లాడుతూ కేసీఆర్ కారణజన్ముడని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 14 ఏళ్లు పోరాడి సాధించిన రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చేసి, దేశంలోని 20 ఉత్తమ గ్రామాలను కేంద్ర ప్రభు త్వం ఎంపిక చేస్తే దాంట్లో 14 గ్రామాలు తెలంగాణ రాష్ట్రంలో ఉండడమే తెలంగాణ ప్రగతికి సూచికని, తెలంగాణ రైతులు, ప్రజలు దేశంలోని అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో జీవిస్తున్న పౌరులని కేంద్ర ప్రభుత్వం కొనియాడరన్నారు.

తాగునీరు, సాగునీరు, రైతులు, యువకులు ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాల్లో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ నిలవడం కేసీఆర్ మార్క్ పాలన అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బాబు రాజ్, రామారావు మోహన్



భారత రాష్ట్ర సమితి పార్టీ మండల నాయకులు దారం సురేష్, పాషా రఫీ, వెల్మల్ వార్డు మెంబర్లు వినయ్, రమేష్, తాటికాయల సుభాష్, దుబాయ్ శీను, రాజేందర్, నరేష్, నాయకులు గణేష్, గడ్డం సాగర్, సాయరెడ్డి, నారాగౌడ్, నరసయ్య, సోఫియా రాము, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# అసలు వ్యవసాయ సహకార సంఘంలో ఏం జరుగుతుంది?

### సొసైటీలో పీఎఫ్ డబ్బులు మాయంపై అసిస్టెంట్ రిజిస్ట్రార్ని సిబ్బంది నిలదీత

### హమాలీ డబ్బులు చెల్లించలేదని సొసైటీకి తాళం

రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అసలు ఏం జరుగుతుంది?.. అని రైతులు ప్రశ్నించుకుంటున్నారు. సొసైటీలో జరుగుతున్న నిధులు గోల్ మాల్ గూర్చి ఉన్నతాధికారులకు తెలిసి జరుగుతుందా? లేక తెలియనట్లుగా నటిస్తున్నారా అనే అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. యూరియా సరఫరా నుండి హామలీ కూలీల చెల్లింపులతో పాటు సొసైటీ సిబ్బందికి సంబంధించిన ప్రతినెల వారి పేర్ల మీద బ్యాంకుల్లో జమచేసే డబ్బుల వరకు అవకతవకలు జరుగుతున్నప్పటికి కూడా సంబంధిత అధికారులు నోరు మెదకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత రెండు రోజుల క్రితం రుద్రూర్ సొసైటీకి సరఫరా అయిన యూరియా పంపిణీలో సొసైటీ సెక్రటరీ యూరియా బుకింగ్ ఆన్లైన్ గుప్పుచప్పుడు కాకుండా తనకు సంబంధించిన వారికి ముందస్తుగానే సమాచారం అందించి ఆదివారం మహాశివరాత్రి రోజున ఉదయం యూరియా బుకింగ్ యాప్ పెట్టడంతో మిగతా రైతులు యూరియా కోసం సొసైటీకి రాగా అప్పటికే యూరియా స్టాక్ అయిపోయిందని సైక్రటరీ చెప్పడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తు



సొసైటీ వద్ద ఆందోళన చేసి, సెక్రటరీని నిలదీశారు.

**- హమాలీ డబ్బులు చెల్లించాలంటూ**

**అసిస్టెంట్ రిజిస్ట్రార్ని సిబ్బంది నిలదీత**

రుద్రూర్ సొసైటీ ఆధ్వర్యంలో ఖరీఫ్ సీజన్లో ఏర్పాటు చేసిన ధాన్యం సేకరణలో సందర్భంగా హమాళీల సేవలు వినియోగించుకొని వారికి చెల్లించాల్సిన బకాయి రూ.27 వేలకు గాను కొంత వరకు చెల్లించి సొసైటీ సిబ్బంది చేతులు దులుపుకున్నారని హమాలీ కూలీలు ఆరోపించారు. దీనిలో భాగంగా మంగళవారం హమాళీ కూలీలు రుద్రూర్ సొసైటీకి చేరుకొని సెక్రటరీని నిలదీశారు. అదేసమయంలో



సొసైటీకి వచ్చిన సొసైటీస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ అంబర్సింగ్ని నిలదీశారు. కూలీ డబ్బుల కోసం ప్రతినిత్యం సొసైటీకి వచ్చి వెళ్తున్న ఎవరు సమాధానం ఇచ్చేవారే లేరని మాకు రావల్సిన డబ్బులు ఇంకెప్పుడు ఇస్తారాని ఆగ్రహం వ్యక్తం చేస్తు సొసైటీకి తాళం వేశారు. ఇదిలా ఉండగా సొసైటీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సంబంధిచిన పీఎఫ్ డబ్బులు వారి ఖాతాల్లో జమచేయకపోవడంతో సిబ్బంది ఆందోళన చేశారు. స్పంధించిన అసిస్టెంట్ రిజిస్ట్రార్ అంబర్సింగ్ దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకొని పీఎఫ్ డబ్బులు మీ ఖాతాల్లో జమచేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు

# జేఈఈ మెయిన్ 2026 ఫలితాలలో నారాయణ నిజామాబాద్ ప్రభంజనం

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :సోమవారం ప్రకటించిన జేఈఈ మెయిన్ 2026 ఫలితాలలో నారాయణ జూనియర్ కాలేజ్ నిజామాబాద్ విద్యార్థి ఇంజనీరింగ్ విభాగంలో పల్లెర్ల విరాజ్ 99.73 పర్సెంటైల్ సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలవడం అనేది నిజామాబాద్ జిల్లాకి గర్వకారణం అని నారాయణ కళాశాల నిజామాబాద్ ఏజిఎం కుంట లక్ష్మారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రవి గౌడ్ తెలిపారు. అలాగే ఎం.విష్ణు ప్రసాద్ 97.53, డి జె ప్రతీక్ 96.72, బోగా శ్రీచరణ్ ఆదిత్య 96.71, బింగి వరుణ్ 96.26, యెనుగుల శ్రీరామ్ 95.64, ఎల్లా సాత్విక్ 95.06, కె. వెంకట అనీష్ 94.23, ట్యాంక్ సిద్ధి 94.1, బి.ఓం సాయి మహంత 91.63, కే. సాయి శ్రీఖర్ 87.21, ఆర్. రాంచరణ్ 85.94, కదం హాసిని 84.68, వంగ హర్షవర్ధన్ 84.36, కొండపాక మోక్షద 83.98, దేశ్ ముఖ్ అథర్వ్ 82.65, బానోత్ క్రాంతికుమార్ 82.16 జాతీయస్థాయి పర్సెంటైల్ సాధించారు. ఇలా జేఈఈ మెయిన్ 2026 లో క్వాలిఫై అయ్యే



మార్కులు 22 మంది విద్యార్థులతో ఉత్తమ ప్రదర్శన కనబరిచారనీ తెలిపారు. 2024 జేఈఈ మెయిన్స్ ఫలితాలలోను మర్రి హర్ష 99.62 జిల్లాలో అత్యధిక పర్సంటేల్ అలాగే 2025 జేఈఈ మెయిన్స్ ఫలితాలలోను పంచ మహాల్కర్ రియా 99.83 లాంటి జిల్లాలో అత్యధిక పర్సంటేల్ సాధించి వరుసగా మూడవ



సంవత్సరం నారాయణ కాలేజ్ విద్యార్థులు విజయ పదంలో నిలిచారని పేర్కొన్నారు. మెడికల్ విభాగంలో గాంధీ మెడికల్ కాలేజ్, సిద్దిపేట మెడికల్ కాలేజీలలో సీట్లు సాధించారని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 468, బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 438 మార్కులు, అలాగే సీనియర్ ఇంటర్ లో 1000 మార్కులకు కాను 993 మార్కులు సాధించి జిల్లా ఖ్యాతిని ఎలుగెత్తి చాటారన్నారు. ఇలాగే జెఈఈ, ఎంసెట్, ఐఐటి, నీట్ లాంటి ఏ పోటీపరీక్షలైనా నారాయణ కళాశాల నిజామాబాద్ జిల్లాకి గర్వకారణంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల నారాయణ విద్యాసంస్థల జిఎం కాట్రగడ్డ శ్రీనివాసరావు, కోర్ డీన్ వీరాంజనేయ ప్రసాద్, కళాశాల ఏఓ మేధరి శేఖర్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. పిల్లలకి, స్టాఫ్ కీ స్వీట్స్ తినిపించుకుంటూ, బాణాసంచా కాల్చుతూ అట్టహాసంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.